05ATP24_05ATP24.qxd 24-01-2026 PM 10:15 Page 1



## వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటించాలి : ఎంవిఐ రాజగోపాల్




రోడ్డుభద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎంవిఐ రాజగోపాల్

**పుట్లూరు, జనవరి 24 ప్రభాతవార్త**

వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటించాలని తాడిపత్రి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాజగోపాల్ పేర్కొన్నారు. మండలంలోని కడవకల్లు గ్రామంలో శనివారం జాతీయ రోడ్డు భద్రతా వార్షికోత్సవాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 1 నుండి 30 వరకు దేశవ్యాప్తంగా జాతీయ రోడ్డు భద్రతా వార్షికోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఫోర్‌వీలర్‌లో వెళ్లే ప్రయాణీకులు సీట్‌బెల్ట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. సెల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. అలాగే ప్రమాదాల వల్ల కలిగే ప్రాణనష్టం మాత్రమే కాకుండా కుటుంబాలకు కలిగే ఆర్థిక, సామాజిక నష్టాల గురించి ఉదాహరణలతో వివరించారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ తమ కుటుంబ సభ్యులకు, సమాజానికి అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కమిటీ, స్థానిక డ్రైవర్లకు సరైన విధంగా డ్రైవింగ్ లైసెన్సులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంవిఐని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.సూరి, టి.పెద్దయ్య, కె.నాగభూషణ్, బి.భాస్కర్‌రెడ్డి, జె.పెద్దయ్య, వి.కులాయప్ప, టి.ఆదినారాయణ, ఆటో డ్రైవర్లు భూషణ్, అశోక్, మల్లికార్జున, రామ్‌చంద్ర, రాజేష్, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవానికి స్ఫూర్తి ప్రధాత అంబేద్కర్



మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

**యాడికి, జనవరి 24 ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్సవానికి స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అలాంటి మహనీయున్నీ ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఏడాది జనవరి 26వ తేదీ జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం లేకుండా నిర్వహిస్తున్నారని, నేటి రోజుల్లో స్వేచ్ఛ స్వాతంత్ర్యంతో రాజ్యాంగం కల్పించిన హక్కులతో మనమందరం ఇంత స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులే కారణమని అటువంటి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటంతో గణతంత్ర దినోత్సవం జరుపుకునే ఆవశ్యకత ఎంతైనా ఉందని నాయకులు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పకుండా బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటంతో ఈ వేడుకలను అధికారులు నిర్వహిస్తారని తాము ఆశిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు మాదిగ, రాజు మాదిగ, శివ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, రాముడు మాదిగ, మస్తాన్ మాదిగ, పుల్లయ్య, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకున్ని పరామర్శించిన నాయకులు

**యాడికి, జనవరి 24 ప్రభాతవార్త**



వైకాపా సీనియర్ నాయకున్ని పరామర్శిస్తున్న మండల కన్వీనర్

మండల పరిధిలోని తిప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నాయకుడు ఉమ్మడి రామాంజులరెడ్డిని వైకాపా నాయకులు శనివారం పరామర్శించారు. రామాంజులరెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొంది శనివారం స్వగృహానికి తిరిగి రావడం జరిగింది. విషయం తెలుసుకున్న వైకాపా మండల కన్వీనర్ సంజీవరాయుడు ఆయన నివాసానికి చేరుకుని రామాంజులరెడ్డిని పరామర్శించారు. పరామర్శించిన వారిలో రామేషుడు, రంగనాయకులు, ఆదినారాయణ, తదితరులు ఉన్నారు.

## శ్రీరంగనాథునికి పంచామృతాభిషేకాలు

**తాడిపత్రిరూరల్, జనవరి 24 ప్రభాతవార్త**



మాఘమాసం పురస్కరించుకుని తాడిపత్రి మండలం ఆలూరుకోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథ స్వామికి శనివారం ఉదయం అర్చకులు సుబ్బారావు, రంగనాథ శర్మ, ఇంద్రకుమార్ శర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలూరుకోనకు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ ఓగేటి రంగనాయకులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

నేడు కళ్యాణోత్సవం :

రథసప్తమిని పురస్కరించుకుని ఆదివారం ఉదయం 9 గంటలకు ఆలూరుకోనలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రంగనాథస్వామి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ చైర్మన్ ఓగేటి రంగనాయకులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డిలు తెలియచేశారు.

ఎస్ కె యూనివర్శిటీలో ఘనంగా

## పరిటాల రవీంద్ర వర్ధంతి వేడుకలు



పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం.

**అనంతపురం రూరల్, జనవరి 24 ప్రభాతవార్త**

ఎస్.కె యూనివర్సిటీ మెయిన్ గేట్ సర్కిల్ వద్ద పరిటాల రవీంద్ర 21 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో రిజిస్టర్ రమేష్ బాబు ప్రెసిడెంట్ తిమ్మప్ప. నాగేంద్ర, శ్రీనివాసులు, రామ్మోహన్ క్లస్టర్ ఇంచార్జ్ రాగే మురళి , మండల ప్రధాన కార్యదర్శి శంషాబాద్ నాయుడు, సింగల్ విండ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ,నారాయణస్వామి,వెంకటరాముడు, ఆక్కులప్ప, నాగరాజు, లక్ష్మీపతి, ఓబిరెడ్డి, పెద్దన్న, రామక్రిష్ణ, ప్రసాద్ సూరి,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మమ్మ మర్రిమానును పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**నంబులపూలకుంట, జనవరి24 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గూటిబైలు గ్రామంలో వెలసివున్న తిమ్మమ్మ మర్రిమాను ప్రాంతాన్ని పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు తనవంతు కృషి చేస్తానని శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్ అనంతరం కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమస్యలను కమిటీ సభ్యులని అడిగి తెలుసుకున్నారు. ఈశ్వరమలై అటవీ ప్రాంతంలో తిమ్మమ్మ మర్రిమాను ఉండటం గర్వించదగ్గ విషయమని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఈ మర్రిమాను గిన్నిస్‌బుక్‌లో స్థానంసంపాదించడం ప్రతి ఒక్కరి కృషితో ఫలితం పరిశీలించినదని తెలిపారు. కమిటీ సభ్యులు మీ వంతు సహాయసహకారాలు అందించుటకు కృషి చేస్తేతన వంతుటూరిజం శాఖ, అటవీ శాఖ అధికారుల సమన్వయంతో అభివృద్ధి చేయుటకు భరోసా ఇచ్చారు. ఈ తిమ్మమ్మ మర్రిమాను దగ్గర కోనేరు, నరసింహస్వామి దేవాలయం, శివాలయం, పర్యటక యాత్రికులకు కనువిందు చేసేలాగా అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం తహశీల్దార్ దేవేంద్రనాయక్, ఎంపిడిఓ పార్థసారధి, మండల సర్వేయర్ ప్రభంజనరెడ్డి, టిడిపి కన్వీనర్ శ్రీరాములనాయుడు, పంచాయతీ కార్యదర్శి రాం ప్రసాద్, విఆర్‌ఓలునాగమణి, దీపిక, వెంకటనారాయణ, ఇనాయతుల్లా, సర్పంచు విష్ణుమూర్తి, మర్రిమాను కమిటీ సభ్యులు వెంకటనారాయణ, శ్రీనివాసులు, శ్రీహరినాయుడు, రమణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, జనవరి 24 ప్రభాతవార్త**



జెండా ఊపి స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి రూరల్ మండలంలోని కుమ్మరవాండ్లపల్లి సచివాలయంలో స్వచ్ఛ రథం వాహనాన్ని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మండల అధికారులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుపరిపాలనకు నిదర్శనం, స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర లక్ష్యం, చెత్త నుంచి సంపదను సృష్టించ దమని, ఇంట్లో ఉన్న వ్యర్థాలు ఇస్తే ఉపయోగపడే వస్తువులు ఇస్తున్న స్వచ్ఛ రథం ప్రగతి పథం పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పోలప్ప, టిడిపినాయకులు బావుద్దీన్, డైమండ్ ఇర్ఫాన్, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని వివాహానికి ఆహ్వానించిన రామచంద్ర

**తాడిపత్రిటౌన్, జనవరి 24 ప్రభాతవార్త**



పెద్దారెడ్డికి ఆహ్వానపత్రిక అందచేస్తున్న రామచంద్ర

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ మాజీ చైర్మన్ పొగాకు రామచంద్ర తన కుమార్తె వివాహానికి హాజరు కావాలని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని శనివారం తాడిపత్రి పట్టణంలోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వానపత్రిక అందచేసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. కుటుంబ సమేతంగా వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి తమ అతిథ్యాన్ని స్వీకరించాలని ఆయన కోరారు. అయన వెంట మాజీ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జలదిన్నె రాజు ఉన్నారు.

## కందికుంట నారాయణమ్మ ట్రస్ట్ ద్వారా విద్యార్థినులకు పుస్తకాలు పంపిణీ



స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న కావాడి ప్రవీణ్‌కుమార్

**తనకల్లు, జనవరి 24 ప్రభాతవార్త**

తనకల్లు మండల పరిధిలోని సిజి ప్రాజెక్ట్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు శనివారం కందికుంట నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గైడులు, స్టడీ మెటీరియల్స్‌ను తెలుగు యువత మండల అధ్యక్షులు కావాడి ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. యువత ముఖ్యంగా బాలికలు ఉన్నత చదువులు చదువుకొని ఎదగాలని, విద్యతోనే అన్ని సాధ్యమని బాలికలు బాలురతో సమానంగా రాణించాలని, సమాజంలో మహిళల ప్రాధాన్యతను ప్రపంచానికి చాటాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ బీగం శంకర్‌నాయుడు, వందేమాతరం టీం సభ్యులు బాగేపల్లి అశోక్, కుమార్, నాగభూషణనాయక్. రాజశేఖర్‌నాయక్, షాకీర్, శీనప్ప, ఈశ్వర్‌నాయక్, తెదేపా నాయకులు, వార్డు మెంబర్ తీరుపల్లి దామోదర్, వెంకటమల్లునాయుడు, మహబూబ్‌బాషా, నాగభూషణ్‌నాయక్, శ్రీరాముల నాయక్ పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలుకి ఘనంగా సన్మానం

**నంబులపూలకుంట, జనవరి 24 ప్రభాతవార్త**

మండలంలోని జడ్పిహెచ్ఎస్ గూటి బైలు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం.స్రవంతి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా, పిల్లకు మంచి విద్యాబుద్దులు నేర్పడంలో ప్రావీణ్యం ఉన్యం ఉన్న వ్యక్తిగా మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఉపాధ్యాయురాలి సేవలను ఎంఈఓ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎ వ న్మా ్మ రి ్స సిబ్బంది ఈశ్వం రెడ్డి, శంకరయ్య పాల్గొన్నారు.



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న దృశ్యం

## గల్లీ నుండి ఢిల్లీకి యల్లనూరు విద్యార్థి ఆదిత్యరామ్

**యల్లనూరు, జనవరి 24 ప్రభాతవార్త**



ఆదిత్యరామ్

మండలంలోని తిమ్మంపల్లి గ్రామానికి చెందిన ఆదిత్యరామ్ చిత్రలేఖనంలో ప్రతిభ కనబరిచి గల్లీ నుండి ఢిల్లీకి వెళ్లి అందరిని అబ్బురపరిచాడు. వివరాలు ఇలా వున్నాయి. ఆదిత్యరామ్ తల్లిదండ్రులు రావి వెంకయ్య, రావి కళ్యాణిలు తిమ్మంపల్లి బస్టాండ్‌లో కూల్ డ్రింక్ షాపు నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. వీరి కుమారుడు ఆదిత్యరామ్ గతంలో 3వతరగతికి తిమ్మంపల్లి జెడ్‌పిహెచ్ఎస్ స్కూల్‌లో చేరడం జరిగింది. అక్కడ 4వ తరగతి వరకు చదివాడు. ఆ సమయంలో పాఠశాలలో పనిచేసే డ్రాయింగ్ టీచర్ సుధాకర్ నేతృత్వంలో అతను డ్రాయింగ్‌లో మెళకువలు నేర్చుకున్నాడు. తిమ్మంపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. ఈ సంవత్సరం వీర గాధ 5.0 పోటీల్లో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విద్యార్థి ఆదిత్యరామ్ ప్రతిభను గుర్తించి అతడు వేసిన చిత్రాలను జాతీయస్థాయి వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయడం జరిగింది. ఇలా దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల నుంచి వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు విజేతలుగా నిలువగా వారిలో ఆదిత్యరామ్ ఒకడు. విద్యార్థి ఆదిత్యరామ్ జనవరి 26వతేదీన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ఢిల్లీలో అవార్డును అందుకోనున్నారు. ఆదిత్యరామ్ ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మన ప్రభుత్వ ధ్యేయం!

- కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్




ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**నంబులపూలకుంట, జనవరి 24 ప్రభాతవార్త**

మండలంలోని గూటి బైలు (తిమ్మమ్మ మర్రిమాను) గ్రామంలో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలను కలిసి, వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సమర్పించిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి మెజారిటీ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. దీర్ఘకాలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల చెంతకే పాలనను తీసుకువెళ్లడమే లక్ష్యంగా, ప్రతి ఒక్కరి సమస్యకు పరిష్కారం చూపే వరకు నా కృషి కొనసాగుతుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు.

## ఉత్తమ సమాజ నిర్మాణానికి బాలికలే నిర్మాతలు కావాలి

- పిలుపునిచ్చిన అడిషనల్ సిడిపిఓ రెడ్డిరమణమ్మ

**ఓబుళదేవరచెరువు, జనవరి 24, ప్రభాతవార్త**



బహుమతులు ప్రధానం చేస్తున్న ఏసిడిపిఓ

ఉత్తమ సమాజం నిర్మాణానికి బాలికలే నిర్మాతలు కావాలని అడిషనల్ సిడిపిఓ రెడ్డిరమణమ్మ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్తమ సమాజాన్ని చూడలన్నా, మంచి భవిష్యత్తు కనిపించాలన్నా, రేపటి రోజులు బాగుండాలన్నా, మనం చేయాల్సింది బాలికలకు అవకాశాలు కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం భేటా బచావో భేటీ పఢవో, సుకన్య సమ్రిద్ధి యోజన వంటి పథకాలు ద్వారా బాలికల అభ్యున్నతికి ప్రోత్సహిస్తోందన్నారు. అంతరిక్ష పరిశోధకులు సునితా విలియమ్స్, భారత ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ములు ఎన్నో సవాల్లను ఎదుర్కొని రాణిస్తున్నారన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు బహుమతులు అందచేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు జయమ్మ, కళావతి, ఆశీర్వాదమ్మ, ఆఖీలీ, సుహాసిని, శ్యామల, యశోధ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**అమడగూరు, జనవరి 24 ప్రభాతవార్త**

అమడగూరు మండల కేంద్రంలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం నుండి అమడగూరు బస్‌స్టాప్ వరకు అధికారులు, సిబ్బంది, విఆర్‌ఒలు, విఆర్‌ఏలు ప్రభుత్వపాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి జాతీయ ఓటర్ల దినోత్సవంపై అవగాహన కల్పించారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రామనాథరెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయసు నిండిన యువతీ, యువకులు ఓటరు జాబితాలో తమ పేరును నమోదుచేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు వేయడం ఒక బాధ్యత అని ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును భయం లేకుండా స్వేచ్ఛగా వినియోగించాలన్నారు. అలాగే ఓటు హక్కును వినియోగిద్దాం మన ఉనికిని తెలియచేద్దాం, మన ఓటే మన భవిష్యత్తు, బలమైన దేశాన్ని సృష్టించేది మన ఓటు, ఓటు వేయుట మరచినట్లయితే నిన్ను నువ్వు మరచినట్టే, 5 ఏళ్ల ఓటు 100 ఏళ్ల మన భవిష్యత్తు, బుల్లెట్ కంటే బ్యాలెట్ బలమైనది, ఓటుకి నోటు సమాజానికి చేటు, ఓటు లేని మనిషి రక్షణ లేని మనిషి, ఓటుకు ఉన్న శక్తి ప్రపంచాన్ని మార్చే శక్తి, నిజాయితీగా ఓటు వేయండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి వంటి నినాదాలతో ర్యాలీ చేపట్టి ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ జ్యోతి, ఎలక్షన్ ఆపరేటర్ మంజునాథ్, విఆర్‌ఏ సిబ్బంది, జెడ్‌పిహెచ్ స్కూల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలికల దినోత్సవం



ఈ సమావేశంలో మాట్లాడుతున్న తాసిల్దార్ రవి నాయక్

**నల్లచెరువు జనవరి 24 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల లో బాలికల దినోత్సవం సందర్భంగా. తాసిల్దార్ రవి నాయక్, ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి, ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ. ఆడపిల్ల విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలని తల్లిదండ్రులు ఆడపిల్లలకు ప్రోత్సహించాలని ఆడపిల్లల హక్కులు పరిరక్షణ సాధ్యమవుతుందని బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని మహిళలు కోసం ఎన్నో చట్టాలు ఉన్నాయని వాటిని వినియోగించుకుని ముందుకు సాగాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ తిరుపాల్ నాయక్, డాక్టర్ అలేఖ్య, శిరీష, ఉపాధ్యాయురాలు పిల్లలు పాల్గొన్నారు,

## ఘనంగా పరిటాల రవీంద్ర వర్ధంతి వేడుకలు



మాజీ మంత్రి పరిటాల చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట, టిడిపి నాయకులు

**కదిరి, జనవరి 24 ప్రభాతవార్త**

మాజీ మంత్రి టిడిపి నాయకులు పరిటాల రవి 21వ వర్ధంతి వేడుకలను పట్టణంలోని ఎమ్మెల్యే కందికుంట నివాసంలో నిర్వహించారు. మాజీ మంత్రి పరిటాల రవి చిత్రపటానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, టిడిపి నాయకులు,కార్యకర్తలు పూలమాలలువేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వంఎకట ప్రసాద్ మాట్లాడుతూ..పరిటాల రవి మృతిచెంది 21 సంవత్సరాలు గడుస్తున్నా అభిమానులగుండెల్లో నేటికి ఆయన చిరస్థాయిగా ఉన్నారన్నారు. ఆయన అభిమానులు ఎక్కడున్నా నేడు ఇంత పెద్ద ఎత్తున నివాళులు అర్పించడం చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. అనంతరం ఆయన చేసిన సేవలనుకొనియాడారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**గాండ్లపెంట జనవరి 24 ప్రభాతవార్త**

గాండ్లపెంట మండలంలోని సావిత్రిబాయి పూలే అవార్డు పొందిన శ్రీమతి సుకన్య మరియు రూప కళ మహిళ ఉపాధ్యాయురాలు కు అవార్డు పొందిన సందర్భంగా కస్టర్ కాంప్లెక్స్ సమావేశం నందు ప్రధానోపాధ్యాయురాలు సరళ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి తిరుపాల్ నాయక్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో సన్మానించారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులలో సామర్థ్యాలను పెంపొందించే విధంగా ఎప్పటికప్పుడు నిత్య నూతన సంస్కృతులు పరిజ్ఞానాన్ని మరియు బోధనా పద్ధతుల ద్వారా విద్యను అందజేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు కీలకం

బిజెపి మండల కన్వీనర్ వీరాంజనేయులు

**ఓబుళదేవరచెరువు, జనవరి 24, ప్రభాతవార్త**



ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు కీలకమని బిజెపి మండల కన్వీనర్ వీరాంజనేయులు తెలియజేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన పెంపొందించడం కోసం భారత ఎన్నికల సంఘం ప్రతి యేటా జనవరి 11న జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహిస్తోంది అన్నారు. ముఖ్యంగా యువతను ఎన్నికల ప్రక్రియలో చురుకుగా భాగస్వాములను చేయడం. కొత్తగా నమోదు అయిన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు అందజేసి, ప్రజాస్వామ్యంలో వారి పాత్ర ఎంత ముఖ్యమో తెలియజేయడం జరుగుతుందన్నారు. ఓటు హక్కు వినియోగం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ఎన్నికల, స్వేచ్ఛాయుతమైన మరియు నిష్పక్షపాత ఎన్నికలే బలమైన ప్రజాస్వామ్యానికి పునాదని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని, ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించాలని పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, ఓటు శక్తిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని ప్రజలను కోరారు.

## వైసిపి పార్టీ మండల విస్తృత సాయి సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న మక్బూల్ అహ్మద్

**నల్లచెరువు జనవరి :24 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మొండెం రవి కుమార్ రెడ్డి. ఆధ్వర్యంలో వైయస్సార్సీపి మండల విస్తృత సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కదిరి వైఎస్ఆర్సిపి సమన్వయ కర్త బిఎస్ మక్బూల్ అహ్మద్, హాజరైనారు ఈ సందర్భంగా మక్బుల్ భాష మాట్లాడుతూ. గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసి కమిటీలకు నియోజకవర్గం నాయకులు స్థానిక ప్రజా ప్రతినిధులతో పార్టీకి సంబంధించిన పరిశీలకులు తో పార్టీకి సంబంధించిన గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న 9 విభాగాలుగా కమిటీల ఎన్నికపై పార్టీలోని క్రియాశీల కార్యకర్తలు నాయకులతో చర్చించాలని గ్రామ కమిటీలు పార్టీ కోసం కష్టపడి కృషి చేయాలని ప్రతి ఒక్కరి కి గుర్తింపు ప్రాధాన్యత లభిస్తుందన్నారు వచ్చే ఎన్నికల్లో జరుగునున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సీఎం కాకుండా ఎవరు ఆపలే రూ న్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ వజ్రా భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా, మండల పరిశీలకుడు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, పోరెడ్డి వెంకటరెడ్డి, రమణారెడ్డి, వైయస్సార్ సిపి జిల్లా కార్యదర్శి అక్బర్ సర్పంచులు విష్ణు, యూసుఫ్, ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి, గ్రామ కన్వీనర్ కృష్ణారెడ్డి, జిల్లా ఎస్టి సెల్ అయితే రమణ, బాలకృష్ణ నాయక్, వైస్ కన్వీనర్ రఫీ ,మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణ, రైతు విభాగం మండల అధ్యక్షులు సూర్య శేఖర్ రెడ్డి, మహిళా కరుణ గౌరమ్మ యూత్ కన్వీనర్ మన్సూర్ మైనార్టీ నాయకులు నజీర్, బాబా ఖాన్ ,మహమ్మద్ ప్రభాకర్, రఫీ తదితరులు వైఎస్ఆర్సిపి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## పరిటాల రవీంద్ర కు నివాళులర్పించిన అధికారులు

**అనంతపురం రూరల్, జనవరి 24 ప్రభాతవార్త**

పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి సందర్భంగా వెంకటాపురం గ్రామంలోని పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించిన ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవోలు వెంకట నాయుడు, ప్రవీణ్ బాబు, శ్రీధర్ రావు, పంచాయతీ కార్య దర్శులు హిదయ తుల్లా, సర్దార్ వలి, నరేంద్ర, మల్లికార్జున, పవన్ కుమార్, రఘు రాం, అనంతరం రాప్తాడు శాసన సభ్యు రాలు పరిటాల సునీతను కలిశారు.



పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు.

## తూ..తూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

వజ్రకరూరు జనవరి 24 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న ఏవో మధుకర్

మండల కేంద్రం లోని స్త్రీ శక్తి భవన్‌లో ఎంపీపీ దేవి అధ్యక్షత న శనివారం మండల సర్వసభ్య సమావేశాన్ని తూ..తూ మంత్రంగా నిర్వహించారు. ఈ సమావేశానికి పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు అధికారులు గైర్హాజరయ్యారు. కొన్ని శాఖలకు సంబంధించి ఉన్నతాధికారులు కాకుండా కిందిస్థాయి సిబ్బంది సమావేశానికి హాజరయ్యారు. దీంతో సమావేశం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో ప్రారంభమైంది. ఉపాధి హామీపథకంలో పొలాలకు వెళ్లే రహదారులు ఏర్పాటు చేయించాలని కొనకొండ్లకు చెందిన ఎంపీటీసీ సభ్యులు పాపన్న,మునయ్యలు సభ దృష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, వెలుగు సమాఖ్య, హౌసింగ్ అధికారులు, ఐసిడిఎస్, రెవెన్యూ సిబ్బంది వారి వారి శాఖలను అమలవుతున్న వివిధ పథకాల గురించి వివరించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఐసిడిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో సభ్యులు, అధికారుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివాజీ రెడ్డి, వ్యవసాయ అధికారి మధుకర్, విద్యాశాఖ అధికారులు ఎర్రి స్వామి, తిమ్మప్ప, హౌసింగ్ ఏఈ చిన్నారెడ్డి, ఏపీవో శారద, ఏపీఎం విమల, వీఆర్వో భరత్, జిఎస్ డిప్యూటీ ఎంపీడీవో గౌస్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## బొలెరో అదుపుతప్పి 8మందికి గాయాలు

రొళ్ల జనవరి24 ప్రభాత వార్త:


బోల్తా పడిన బులెరా వాహనాన్ని పరిశీలిస్తున్న తహసిల్దార్ షేక్షావలి

మండలంలోని కొత్తపాళ్యయం సమీపంలో గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో 8 మంది కూలీలు గాయపడ్డారు.కర్ణాటక మద్దగిరి సమీపంలోని దొడ్డేరి ప్రాంతానికి చెందిన 8 మంది ఒక్క తోట కూలీలు పనులకు పాగోడకు వచ్చారు.పనులు ముగించుకుని సాయంత్రం స్వగ్రామానికి బయలుదేరారు. ఇంతలో రొళ్ల మండలంలోని సమీపంలోని కొత్త పాళ్యయం తాండ గ్రామ సమీపంలో జాతీయరహదారిపై వెళ్తుండగా వాహనం అదుపుతప్పి జాతీయరహదారి పక్కకు దూసుకెళ్లింది. ఆ సమయంలో వాహనాలు రాకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. సమాచార ముందుకున్న స్థానిక తహసిల్దార్ షేక్షావలి అంబులెన్స్ కు ఫోన్ చేశారు. హుటాహుటినా108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరకుని బాధితులను రొళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 8 మందికి స్వల్ప గాయాలయ్యాయి కావడంతో వైద్యులు ప్రాథమిక చికిత్స అందించారు.

## విధేయతకు పార్టీ గుర్తింపు

ఒడిదుడుకులు ఎదుర్కొన్న తిమ్మారెడ్డికి అధినేత జగన్ వైయస్సార్ యువజన విభాగం ఉపాధ్యక్షులుగా నియామకం.

మడకశిర టౌన్ జనవరి 24 ప్రభాతవార్త


వైసిపి పార్టీ యువజన విభాగ ఉపాధ్యక్షులుగా తిమ్మారెడ్డి

వైఎస్ఆర్సిపి పార్టీ స్థాపించినప్పటి నుంచి గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి విధేయుడుగా పనిచేసిన చందకచర్ల తిమ్మారెడ్డిని గుర్తించిన సమన్వయకర్త ఈరలక్కప్ప మరియు వైయస్సార్సీపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి అతడికి వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఓవైపు పాత్రికేయుడుగా పనిచేస్తూ ప్రజా సమస్యలు తెలుసుకున్న తిమ్మారెడ్డి వాటిని సంబంధిత అధికారుల తో గట్టిగా మాట్లాడి పరిష్కరించగల సామర్థం ఉన్న నాయకుడు అని పార్టీ అధిష్టానం గట్టిగా నమ్మింది.తాలూకా జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడిగా పనిచేసి నాయకుల మన్ననలు పొందాడు.పంచాయితీ స్థాయిలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా గట్టిగా ఎదుర్కొని నిలబడ్డాడు.తిమ్మారెడ్డి నియామకం పట్ల మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.తిమ్మారెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలియజేశారు.కూటమి ప్రభుత్వం చేసే అన్యాయాలను ఎదుర్కొంటు వైసిపి కార్యకర్తలు కష్టమంటూ వచ్చిన వారికి అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. 2029 ఎన్నికల్లో మన అధినేత జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్తను సమన్వయం చేసుకొని కష్టపడి పనిచేస్తానని తెలిపారు.

## కందులలో తేమశాతాన్ని పరిశీలించండి జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణ

బత్తలపల్లి, జనవరి 24 ప్రభాతవార్త


కందుల కొనుగోలు కేంద్రంను తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి

రైతులు తీసుకు వచ్చే కందులలో తేమ శాతాన్ని పరిశీలించి కొనుగోలు చేయాలని కందులు కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య సూచించారు. శనివారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కందులు కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకురావడానికి రెండు,మూడు రోజుల ముందే సంబంధిత రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకొని కందులను కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. కందులలో తేమశాతం 12 శాతం లోపల ఉండాలని రైతులకు, నిర్వాహకులకు సూచించారు. కందుల కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా, పారదర్శకంగా చేపట్టాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు.గ్రామ వ్యవసాయ సహాయకులు రబీ ఈపంట నమోదు, కందులు కొనుగోలు రిజిస్ట్రేషన్ త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి,విస్తరణ అధికారి శ్రీనివాసులు, ఏజెన్సీ నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## స్వంత ఖర్చులతో బస్టాండ్‌లో డూం లైట్‌ను ఏర్పాటు చేసిన జడ్పిటిసి


లైట్‌ను ఏర్పాటు చేసిన దృశ్యం

అగళి, జనవరి 24 ప్రభాతవార్త

అగళి మండల జడ్పిటిసి ఉమేష్ తనసొంత ఖర్చులతో అగళి బస్టాండ్ ప్రాంతంలో పెద్ద డూం లైట్‌ను ఏర్పాటు చేయించారు. బస్టాండ్ ప్రాంతంలో చీకటిమయంగా ఉన్నందున పాదాచారులు, వాహన చోదకులు ఇబ్బందులుపడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకుని సొంత ఖర్చులతో పెద్ద డూం లైట్‌ను ఏర్పాటు చేయించడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పరిటాల ఆశయాలను కొనసాగిద్దాం

- చరిత్ర మరువనిమహనీయుడు పరిటాలరవీంద్ర - ఘనంగా పరిటాల రవి 21వ వర్ధంతి వేడుకలు



పార్టీకార్యాలయం వద్ద పరిటాలరవి, ఎన్టీఆర్ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీనాయకులు , లక్ష్మీచెన్నకేశవపురంలో అన్నదానం చేస్తున్న టీడీపీనాయకులు

ధర్మవరంటౌన్, జనవరి24 ప్రభాతవార్త


ర్యాలీగా వెలుతున్న దృశ్యం

స్వర్గీయ పరిటాలరవీంద్ర ఆశయాలను కొనసాగిద్దామని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి సందర్భంగా స్థానిక గాంధీనగర్ పార్టీకార్యాలయం వద్ద ఎన్టీఆర్, పరిటాలరవీంద్ర చిత్రపటాల వద్ద పూలమాల వేసి శనివారం నివాళులర్పించారు. అక్కడే పేదలకు అల్పాహారం పంపిణీచేశారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహిస్తూ ప్రభుత్వాస్పత్రికి వెళ్లి రోగులకు టీడీపీనాయకులు, తెలుగుమహిళా నాయకురాళ్లు పండ్లు, బ్రెడ్లు పంపిణీచేశారు. అదే విధంగా ఆర్టీసీ బస్టాండ్, కొత్తపేటసర్కిల్, ప్రభుత్వాస్పత్రి, శ్రీలక్ష్మీచెన్నకేశవపురం సర్కిల్, కదిరిగేటు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం వెంకటాపురంకు భారీగా తరలివెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పరిటాలరవీంద్రబడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేశారన్నారు. ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తుకుచేసుకున్నారు. రవీంద్ర ఆశయాలను కొనసాగిస్తూ నియోజకవర్గం లో పార్టీజెండా ఎగురవేసేలా అందరం కలిసికట్టుగా కృషిచేద్దామన్నారు. ఈ కార్యక్రమ లో టీడీపీ నాయకులు కమతంకాటమయ్య, చింతలపల్లి మహేశ్ చౌదరి, పణికుమార్,మద్దిలేటి, పరిశేసు దాకర్, నాగూర్ హుస్సేన్, సందారాఘవ, పురుషోత్తంగౌడ్, సంధా రవీంద్ర,చింతపులుసు పెద్దన్న, రాళ్లపల్లిషరీఫ్, భీమనేని ప్రసాద్ నాయుడు, కొత్తపేటఆది,మాదవరెడ్డి, అంబటి సనత్,వంట రమేష్,జింకాపురుషోత్తం గుడిపాటి చంద్రశేఖర్, సాయి కృష్ణ,మేకల రామాంజి, రాంపురం శీన, గంగారపురవి, ధనుంజయ నాయుడు, రాజ్ కుమార్ నాయుడు, చిలకల ఫక్రుద్దీన్,కేశగాల్లశీన, బొట్టు కిష్ట,జింకలరాజన్న, పూజ మొబైల్ సాయి, చిన్నవీరప్ప, లింగప్ప, చట్టాలక్ష్మీనారాయణ, అంబటిసనత్, జింకలరాజన్న, కేశగాళ్ల శీన, చీమల రామాంజి క్లస్టర్ రామాంజి, టైలర్ గోపాల్, తోటనారాయణస్వామి, గిరకనాగేంద్ర, వరదరాజులు, ముతుకూరుబీబీ, వెంకటలక్ష్మీ, కత్తుల సునీత,చిగిచెర్ల రాఘవరెడ్డి, మార్కెట్ రహీం, అద్రమహేష్, చికెన్ రాము, మాబుసాబ్, లెజెండ్ నారాయణస్వామి,సలీంభాష, వెంకటరమణ, మేకలలోకేష్, హేమరాజు, కమ్మే శివకుమార్,బీరే శ్రీనివాసులు, కిరోసిన్ పోతలయ్య, కత్తులబాబ్జి, నాగరాజు, రావులచెరువుకుల్లాయప్ప, పఠాన్ బాబుఖాన్ అమర్నాథ్,చీమలసూరి పాల్గొన్నారు

## హోన్నంపల్లి పంచాయతీలో కాఫీ విత్ వైసీపీ క్యాడర్ కార్యక్రమం

పరిగి జనవరి 24(ప్రభాత వార్త):


మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలతో మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్

సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం, పరిగి మండలం, హోన్నంపల్లి పంచాయతీ జంగాలపల్లి గ్రామం లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి గడపకు వెళ్లి, జగనన్న ప్రభుత్వం ఉన్నప్పుడు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాడని, ఎప్పుడు ప్రజలు శ్రేయస్సు కోరే జననాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ప్రతి ఒక్కరికి గుర్తు చేశారు, రైతులకు ప్రతి ఏడాది రైతు భరోసా తో పాటు పంట బీమా ఇస్తూ రైతులకు భరోసా నిలబడ్డ ఏకైక నాయకుడు జగనన్న అని అన్నారు, ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి రెండు సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను తీవ్రంగా అన్యాయం చేశారని, ప్రతి ఒక్కరికి వివరిస్తున్న రాష్ట్ర మాజీ మంత్రి,శ్రీ సత్యసాయి జిల్లా వైయస్ఆర్ సీపీ అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.వి.ఉషశ్రీచరణ్ ఈ కార్యక్రమంలో భాగంగా హోన్నంపల్లిపంచాయతీలో పంచాయతీ వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలతో కలిసి పంచాయతీ కమిటీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పరిగి మండల ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, వైసీపీ కార్యకర్తలు, హోన్నం పల్లి పంచాయతీ మరియు జంగాలపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా జి.గంగాద్రి

పుట్టపర్తి, జనవరి 24, ప్రభాతవార్త


జి.గంగాద్రి

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శిగా పుట్టపర్తికి చెందిన జి.గంగాద్రి నియమితులయ్యారు. ఈయన పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి విధేయునిగా పనిచేస్తూ గంగిరెడ్డిపల్లి సర్పంచ్‌గాను, ఆయన భార్య లక్ష్మినరసమ్మ పుడా ఛైర్‌పర్సన్‌గాను, ప్రస్తుతం జడ్పిటిసి సభ్యురాలిగా కొనసాగుతున్నారు. ఈయన గతంలో రెండ పర్యాయాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పుట్టపర్తి మండల కన్వీనర్‌గాను పని చేశారు. పార్టీ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పదవి దక్కినట్లు తెలుస్తున్నది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, పుట్టపర్తి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ , మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీఅధినేతలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా అహర్నిశలు పార్టీ ఉన్నతి కోసం పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. తన ఎంపికకు ప్రత్యక్షంగా ,పరోక్షంగా దోహదపడ్డ ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజల హృదయాల్లో...పరిటాల రవీంద్ర పదిలం

- మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో రవీంద్రకు నివాళులు

గోరంట్ల, జనవరి 24 ప్రభాతవార్త


పరిటాల రవి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న తెలుగు తమ్ముళ్లు

స్వర్గీయ పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి సందర్భంగా గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో శనివారం పార్టీ నాయకులు పరిటాల రవి విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పరిటాల రవీంద్ర విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు, టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి, టిడిపి జిల్లా కార్యదర్శి నరేష్‌కుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవినాయక్,


ఆసుపత్రిలో పాలు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న మండల కన్వీనర్

సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్, అచ్యుత్‌చౌదరి, ప్రకాష్, కురుబ మహేంద్ర, ప్రతాప్‌నాయుడు, సుభాన్, శ్రీశైలం శ్రీనివాసులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం సేవా కార్యక్రమాల్లో భాగంగా పెనుకొండ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ప్రజా నాయకుడిగా ప్రజల హృదయాల్లో నిలిచిన పరిటాల రవీంద్ర సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని నేతలు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## మూడు రోజుల క్రికెట్ టోర్నీని ప్రారంభించిన మడకశిర సీఐ

క్రీడలు మానసిక ఉల్లాసానికి నాంది

అమరాపురం జనవరి 24 ప్రభాతవార్త


క్రీడా పోటీలను ప్రారంభించిన సీఐ మరియు నాయకులు దృశ్యం

మండల పరిధిలోని ఆలద పల్లి గ్రామం, కనకనపల్లి గ్రామాల మధ్యలో ఆలద పల్లి యూత్ క్రికెటర్స్ 2026 క్రికెట్ టోర్నమెంట్ ను మడకశిర రూరల్ సీఐ రాజకుమార్ శనివారం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిఐతో పాటు అమరాపురం జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి, యువ నాయకులు కనకనపల్లి మంజు తారక్, కనకనపల్లి లోకేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మడకశిర రూరల్ సీఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ యువత క్రీడా పోటీలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రతి మనిషి మానసిక ప్రశాంతత దేవాలయాలతో పాటు క్రీడాకారులకు క్రీడ మైదానంలో దొరకడం సహజమన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఆయన కోరారు . అనంతరం జెడ్పీటీసీ మరియు యువ నాయకులు సీనియర్ ఆటగాళ్ల తరపున టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ను అశోక్ కుమార్, జయరంగప్ప, రంగస్వామి, గురు స్వామి, శివకుమార్ , దేవరాజు ఎల్ నరసింహ, తదితరుల సమక్షంలో బ్యాటింగ్ బౌలింగ్ చేస్తూ టోర్నమెంట్ను ప్రారంభించారు. మొదటి రోజు దాదాపు 10 జట్లు పాల్గొన్నట్లు ని నిర్వాహకులు పి ఆర్ నరసింహమూర్తి, గురు లు తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో వృద్ధ కౌలు రైతు ఆత్మహత్య

-పెన్నహోబిళం సమీపంలో పాత బిడ్జీ వద్ద మృతదేహం గుర్తింపు
-కణేకల్లు పోలీస్ స్టేషన్‌లో ఇదివరకే మిస్సింగ్ కేసు నమోదు

ఉరవకొండ, జనవరి 24 ప్రభాతవార్త


ఆత్మహత్య చేసుకున్న వృద్ధ కౌలు రైతు ఖాజాహుసేన్


ఖాజాహుసేన్ (ఫైల్‌ఫోటో)

ఆర్థిక ఇబ్బందుల కారణంగా కణేకల్లు మండల కేంద్రానికి చెందిన కౌలురైతు ఖాజాహుసేన్ (72) అనే వృద్ధుడు పురుగుల మందుతాగి ఆత్మ చేసుకున్నాడు. మండల పరిధిలోని పెన్నహోబిళం గ్రామ సమీపంలో ఏటి గంగమ్మ పరివాహక ప్రాంతంలోగల పాత ఐరన్ బిడ్జీవద్ద శనివారం ఉదయం మృతదేహాన్ని గుర్తించారు. పోలీసులు, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే... ఖాజాహుసేన్ 4 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని అందులో పంటలను సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి ముగ్గురు కుమార్తెలు ఉండటంతో వారి పెళ్లిళ్ల కోసం, వ్యవసాయం కోసం చేసిన అప్పులు 3 లక్షల రూపాయల వరకు పేరుకుపోవడంతో మదనపడే వాడని సమాచారం. ఈ క్రమంలోనే ఈనెల 22వ తేదీన ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తి కనబడకుండా పోవడంతో కుటుంబ సభ్యులు కణేకల్లు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈక్రమంలో ఖాజాహుసేన్ శుక్రవారం తన వెంట తెచ్చుకున్న పురుగుల మందుతాగి పెన్నహోబిళం పాత ఐరన్ బిడ్జీవద్ద ఆత్మహత్య చేసుకున్నాడు. వినియోగంలోలేని బిడ్జీ కావడంతో మృతదేహాన్ని ఆలస్యంగా గుర్తించారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహానికి అక్కడే పోస్టుమార్టం చేయించారు. మృతుని భార్య కాతున్‌బీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించాలి

గుత్తి, జనవరి 24 ప్రభాతవార్త

నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటుగా పర్యావరణాన్ని పరిరక్షించాలని మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా పేర్కొన్నారు. గుత్తిలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గాంధీచౌక్ నుండి మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాంబాబు, టీఎంసి శ్రీనివాసరెడ్డి, సిఓ చంద్రశేఖర్, ఏఈ గోవిందప్ప, అటవీశాఖ అధికారులు, మున్సిపల్, మెప్మా, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న దృశ్యం

# ప్రజలు తడి, పొడి చెత్తను వేరుచేసి అందించాలి

-స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్
-వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని వినియోగించాలని పిలుపు



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు

ఉరవకొండ, జనవరి 24 ప్రభాతవార్త

చెత్త సేకరణకై ఇంటివద్దకు వచ్చే హరిత రాయబారులకు ప్రజలు తడి, పొడి చెత్తను వేరుచేసి అందించాలని ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ కోరారు. స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం జరుగగా ఆయనతోపాటు ఎంఈవో హెచ్.ఈశ్వరప్ప,


వైద్య పరీక్షలు చేయించుకొంటున్న ఎంపీడీవో బి.వి.ప్రసాద్

జీఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో, మేజర్ పంచాయతీ కార్యదర్శి షేక్ మహమ్మద్ రఫీక్ హాజరై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంవల్ల ప్రజారోగ్యం బాగుండి పర్యావరణ పరిరక్షణ జరిగి అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. స్థానిక నెహ్రూకాలనీలో ప్రజలు వ్యక్తిగతమరుగుదొడ్లు కట్టించుకొని వాటిని వినియోగించాలని కోరారు. గుంతకల్లు రోడ్డులోని సులభ కాంప్లెక్స్‌ను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్ యం.జయప్రకాష్‌గౌడ్, ఏఎన్ఎం జయలక్ష్మి, సచివాలయాల పంచాయతీ కార్యదర్శులు, మేజర్ పంచాయతీ మే స్త్రీలు, హరిత రాయబారులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రథోత్సవం

- ఘనంగా జాతర వేడుకలు


శ్రీవల్లిదేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని అలంకరించిన దృశ్యం


రథాన్నిలాగుతున్న భక్తులు

అగళి, జనవరి 24 ప్రభాతవార్త

పురాతన రత్నగిరి గ్రామంలో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి జాతర వైభవం గత మూడురోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం వల్లీదేవసేన సు బ్రహ్మణ్యేశ్వరస్వామి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించగా శనివారం రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా దీక్ష హోమంబలి ప్రధానం, అభిషేకం, అర్చలను చేశారు. బ్రాహ్మణ సంతర్పణ, దీక్షహోమం, బలి ప్రధానం నిర్వహించారు. ఈరోజు ఉదయంనుంచి హోమాది కార్యక్రమాలు, అభిషేకాలు, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వాములకు బ్రహ్మరథోత్సవాన్ని నిర్వహించారు. రథంపై ఉత్సవ విగ్రహాలను శాస్త్రోక్తంగా రథంపై ఆశీనులను గావించి రథోవాన్ని నిర్వహించారు. వేత పండితుల మధ్య ఈ రథోత్సవం సాంప్రదాయయ బద్ధంగా జరిగింది. మేళతాళాలతో డప్పు వాయిద్యాలతో స్వామిపై పాటలుపాడుతూ, పూజారులు పురోహితులు, హాజరైన భక్తులు పోటీ పడి వల్లిదేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి రథోత్సవాన్ని లాగారు. రత్నగిరి వీధుల గుండారథాన్ని లాగారు. అభిషేకాలు, అర్చన, విసర్జన, ధ్వజారోహణం, అంకురం, బ్రాహ్మణసంతర్పణ, రాత్రిశయనోత్సవంలు నిర్వహించారు. పంచామృతాభిషేకం మహామంగళహారతి అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. చుట్టుపక్కలగ్రగరామాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు ఈ వేడుకలకు హాజరయ్యారు. మడకశిర ప్రాంథంలో ఎక్కడా లేని విధగాద సుబ్రహ్మణ్యేశ్వరస్వామిరత్నగిరిలో కొలువై ఉన్నారు. ఈ స్వామి చాలా మహిమాన్వితమని స్వామిపూజలో కళ్యాణోత్సవంలో రథోత్సవంలో పాల్గొంటే అన్ని మంచి జరుగుతాయని భక్తుల విశ్వాసం.

## మాజీ కార్మిక మంత్రి పరిటాల రవి వర్ధంతి వేడుకలు

గుత్తి, జనవరి 24 ప్రభాతవార్త


పరిటాల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

దివంగత రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన రాజకీయ రంగప్రవేశం జిల్లాలో పెను మార్పులు తెచ్చిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, కమ్మ సేవా సంఘం అధ్యక్షుడు సూరి, మాజీ అధ్యక్షుడు నాగరాజు, టిడిపి కన్వీనర్ ఎంకే చౌదరి, ఎంపిటిసి నారాయణస్వామి, సర్పంచు భరత్, సుధాకర్‌నాయుడు, లక్ష్మణ్‌చౌదరి, మాజీ కౌన్సిలర్ సుంకన్న, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చికెన్ శీనా, హెచ్ఎం రసూల్, అబ్దుల్, రమేష్, సుధాకర్, కేశవనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పౌరసరఫరాల గోడాన్ తనిఖీ చేసిన తహాశీల్దార్

ధర్మవరం రూరల్ జనవరి 24 ప్రభాతవార్త


రికార్డు తనిఖీ చేస్తున్న తాసిల్దార్

ధర్మవరం మార్కెట్ యార్డ్ పౌరసరఫరాల గోడౌన్ తో పాటు రైతుల కందుల కొనుగోలు కేంద్రాన్ని, తహశీల్దార్ సురేష్ బాబు తనిఖీ నిర్వహించారు. గోడౌన్ నందు స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు.అనంతరం గొట్లూరు గ్రామ సచివాలయం నూ తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ప్రతిరోజు ఫేస్ యాప్ ద్వారా హాజరుకావాలని రైతుల నుండి పట్టాదార్ పాస్ పుస్తకాల విషయంలో రికార్డులను పరిశీలించి ఎవరి ప్రమేయం లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు వంటశాలను తనిఖీ చేసి పిల్లలకు నాణ్యమైన భోజనం అందుతుందా లేదా అన్న విషయంపై ఆరాదిశారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించని యెడల కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, రెవెన్యూ అధికారులు, గ్రామ సేవకులు పాల్గొన్నారు.

## ఎలమంచిలి బాలాజీకి ఉమ్మడి జిల్లాల దళిత, గిరిజన సంఘాల మద్దతు



ఎలమంచిలి బాలాజీతో దళిత గిరిజన సంఘాల నేతలు

**శింగనమల, జనవరి 24 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బార్‌కౌన్సిల్ మెంబర్‌గా పోటీ చేస్తున్న అనంతపురం జిల్లా వాసి ఎలమంచిలి బాలాజీకి అనంతపురం ఉమ్మడి జిల్లాల దళిత, గిరిజన సంఘాలు మద్దతు పలికారు. శనివారం జిల్లాకేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఎలమంచిలి బాలాజీని జిల్లా దళిత గిరిజన సంఘాల నేతలు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హై కోర్టులో సీనియర్ అడ్వకేట్‌గా పని చేసిన అనుభవం ఎలమంచిలి బాలాజీకి ఉందని, న్యాయ వ్యవస్థ మీద జూనియర్ లాయర్లకు మార్గ దర్శకంగా ఉంటూ అనేక విషయాలపై ప్రజా వ్యాజ్యాలపై తన గలాన్ని వినిపించారన్నారు. అటువంటి వ్యక్తికి తమ అమూల్యమైన ఓటును న్యాయ వాదుల ద్వారా మదటి ప్రాధాన్యత ఓటునువేయిస్తామని దళిత గిరిజన సంఘాలు ఆయనకు మద్దతుగా నిలుస్తాయని వారు తెలిపారు. ఆయన గెలుపుకు శక్తి వంచన లేకుండా పని చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కెపి.నారాయణస్వామి, అడ్వకేట్ సాకే నరేష్, డి.రవిరాజ్, చిన్న పెద్దన్న, నెరమెట్ల ఎల్లన్న, దాన సుచిన, రమణ, సి.ఓబులేసు, కనంపల్లి ఓబులేసు, సంజీవ్, బంగి ఓబుళపతి, నగేష్, బండారు కుళ్లాయప్ప, నల్లప్ప, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలకు రూ.2లక్షలు విలువ చేసే పుస్తకాల వితరణ



పుస్తకాలను వితరణ చేస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, జనవరి 24 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల చరిత్ర ఆర్కియాలజీ విభాగానికి రూ.2 లక్షల విలువ చేసే పుస్తకాలను కళాశాల పూర్వ విద్యార్థి, ఉమ్మడి రాష్ట్ర పురావస్తు, మ్యూజియం మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.చెన్నారెడ్డి అందజేశారు. శనివారం ఆయన కళాశాలను సందర్శించి ప్రిన్సిపల్ పద్మశ్రీ, చరిత్ర విభాగాధిపతి కరణం సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ సహదేవుడులతో మాట్లాడారు. కళాశాలతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. విద్యను అందించిన మాతృ సంస్థకు తనవంతుగా పుస్తకాలను అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ పుస్తకాలు చరిత్ర, ఆర్కియాలజీ విద్యార్థులకు, పోటీ పరీక్షల విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతాయని ప్రిన్సిపల్ పద్మశ్రీ తెలిపారు. చరిత్ర, పురావస్తు సబ్జెక్టులో ఉత్తమ ప్రతిభ చాటిన మొదటి ఏడాది విద్యార్థులకు ఎండోమెంట్ బహుమతి ఇవ్వనున్నట్లు చెన్నారెడ్డి తెలిపారు. దీనికి సంబంధించిన మొత్తాన్ని త్వరలో కళాశాలకు ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.

## మొరంపల్లె పుష్పలతకు పల్లె కుటుంబ సభ్యుల ఘన నివాళులు



మొరంపల్లె పుష్పలతకు నివాళులు అర్పిస్తున్న పల్లె కుటుంబ సభ్యులు

**అనంతపురం, జనవరి 24 ప్రభాతవార్త బ్యూరో**

పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి పెద్దమ్మ మొరంపల్లి పుష్పలత ప్రథమ వర్ధంతి సందర్భంగా శనివారం పల్లె కుటుంబ సభ్యులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఘన నివాళులు అర్పించారు. అనంతపురం మండలం ఆలమూరు సమీపంలోని శ్రీకృష్ణదేవరాయల హార్టికల్చర్ యూనివర్సిటీ వ్యవసాయ క్షేత్రం వద్ద నిర్మించిన మొరంపల్లి పుష్పలత మొదటి వర్ధంతి సందర్భంగా ఆమె సమాధి వద్ద మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పివి కేకే ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి, కుమారుడు వియాన్, కుమార్తె వన్స్, మొరంపల్లి పుష్పలత భర్త లక్ష్మిరెడ్డి, కుమారుడు స్వరూప్, కుమార్తె నవీన, విశృతవర్ధన్ రెడ్డి తోపాటు మోరంపల్లి కుటుంబ సభ్యులు పుష్ప గుచ్ఛం ఉంచి ఘన నివాళులు అర్పించారు.

## ధర్మమార్గంతోనే ఉత్తమ జీవితం: కరుణామయి భగవతి విజయేశ్వరిదేవి

**అనంతవరం వైద్యం జనవరి 24 ప్రభాతవార్త**

విలువలతో కూడిన భక్తిమార్గంతోనే ఉత్తమ జీవితం ప్రాప్తిస్తుందని, ధర్మమార్గాన్ని వీడకుంగా జీవించాలని భగవతి విజయేశ్వరి దేవి ప్రబోధించారు. మూడురోజుల పాటూ దివ్య సందేశాలనందించడానికి కరుణామయిగా సుప్రసిద్ధి చెందిన ప్రఖ్యాత ఆధ్యాత్మిక వేత్త కరుణామయి విజయేశ్వరీదేవి శనివారం రాత్రి అనంతకు విచ్చేశారు. భారీ ఎత్తున తరలి వచ్చిన భక్తులు అనుగ్రహభాషణాలనందించడానికి నగరానికొచ్చిన విజయేశ్వరి అమ్మకు స్థానిక ఎస్ఎస్బిఎన్ కాలేజీ ప్రాంగణం వద్ద 108 కలశాలతో. మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ పూర్ణకుంభ సమేత ఆత్మీయ స్వాగతం పలికారు. సంధ్యామూర్తి శిష్యబృందం చేసిన హనుమాన్ చాలీసా శాస్త్రీయ నృత్యాలు అమితంగా ఆకట్టుకున్నాయి. విజయేశ్వరి మాత చేతుల మీదుగా పలువురుసన్మానాలందుకున్నారు. అనంతరం మానవజన్మ ఉత్కృష్టత. భారతదేశ విశిష్టత. భక్తిమార్గం గురించి విజయేశ్వరీ మాత దివ్యసందేశానందించారు. ఈ సందర్భంగా శ్రీమాతృశ్రీ దేవి విశ్వశాంతి ఆశ్రమం తరుపున ఆహ్వానకమిటీ ప్రతినిధులు పిన్ని సాయి వినోద్, కోనేటి సాయిప్రసాద్ తదితరులం మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా కరుణమాయి దేవి అమ్మ 18 ఏళ్ల తర్వాత అనంతకొస్తున్నారని విశ్వశాంతిని బాటడమే పర్యటన విశేషమన్నారు. ఆదివారం ఉదయం 6 గంటల న ఉండి 8.30 గంటల వరకు సామూహిక ధ్యానం, అమ్మచారి దివ్యసందేశం. సాయంత్రం ఆశీర్వాదపూర్వక అనుగ్రహభాషణం, సోమవారం ఉదయం ప్రసంగం, సాయంత్రం సామూహిక శ్రీ లలిత సహస్రనామ కుంకుమార్చన, అనుగ్రహ భాషణం ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో యోగా కేంద్రం అధ్యక్షులు రాజశేఖరరెడ్డి, లహరి రాజ్,ఆకాశవాణి వ్యాఖ్యాత జగర్లపూడి శ్యామ్, బ్రాహ్మణ సంఘం నాయకులు శ్రీనిధి రఘు, హరికృష్ణశర్మ, బాలాజీ శర్మ, వాసుదేవశాస్త్రి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

**తాడిపత్రిటౌన్, జనవరి 24 ప్రభాతవార్త**



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిడిపిఓ

బాలికల హక్కులను వారు సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఒ ఎస్.సాజిదా బేగం పేర్కొన్నారు. తాడిపత్రి పట్టణంలోని 11వ వార్డు పురపాలక ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాలలో సిడిపిఓ ఎస్.సాజిదా బేగం అధ్యక్షతన జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ సాజిదా బేగం విద్యార్థులకు బాలికల విద్య, ఆరోగ్యం, పోషకాహారం, ఆత్మరక్షణ, రక్తహీనత, పరిశుభ్రత, ఫోక్సో చట్టం, బాల్య వివాహాల నిర్మూలన, వృత్తి విద్య, జీవనోపాధి వంటి అనేక అంశాల గురించి అవగాహన కల్పించారు. బాలికలకు హక్కుల గురించి తెలియజేస్తూ హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాల లోపు బాలికలు ఎవరూ కూడా బాల్య వివాహాలు చేసుకోకుండా కేవలం చదువు మీద శ్రద్ధ చూపి మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతూ ఉంటే 1098కు సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా బేటీ బచావో బేటి పడావో అనేది భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక పథకం అని, దీని ప్రధాన లక్ష్యం బాలికల సంక్షేమం మరియు సాధికారతను ప్రోత్సహించడం అన్నారు. ఏ సమస్య వచ్చినా సంబంధిత అధికారులకు ధైర్యంగా తెలియజేయాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఉమాదేవి, రామలక్ష్మి, పాఠశాల హెచ్ఎం రఘురామిరెడ్డి, పాఠశాల సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన దృశ్యం

**పెద్దవడుగూరు, జనవరి 24 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలోని విద్యార్థులకు శనివారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎం.నారాయణస్వామి సహకారంతో ఎస్టియు రూపొందించిన ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా నాయకుడు కుళ్లాయప్ప, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఎం.నారాయణస్వామి, ఎస్టియు పెద్దవడుగూరు అధ్యక్షులు ఎన్.పులికొండ, కార్యదర్శి ఆర్.నాగేంద్ర, కేజీబీవీ ప్రిన్సిపాల్ ఉషారాణి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శేషంరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎస్టియు రూపొందించిన ఎస్ఎస్‌సి బుల్లెట్ స్టడీ మెటీరియల్ చాలా బాగుందని తప్పకుండా దీనిని సద్వినియోగం చేసుకొని పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి తప్పకుండా కృషి చేస్తామన్నారు. ఎస్టియు మెటీరియల్ అందచేసిన నారాయణస్వామికి అభినందనలు తెలిపారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవంపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**తాడిపత్రిరూరల్, జనవరి 24 ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఓటు ప్రాముఖ్యత గురించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఈవి సుబ్బారెడ్డి విద్యార్థులకు తెలియచేశారు. ప్రతి విద్యార్థి ఓటు ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు. ఓటరు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎన్ఎస్ఎస్ అధికారి రామనాథరెడ్డి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ సురేష్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ భానుప్రసాద్, కళాశాల డైరెక్టర్ నటరాజేశ్వర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని కలిసిన వైసిపి స్టేట్ సెక్రెటరీ నాగూర్ షరీఫా



మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, జనవరి 24 ప్రభాతవార్త**

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని శనివారం వైసిపి మహిళా విభాగం స్టేట్ సెక్రెటరీ నాగూర్ షరీఫా మర్యాద పూర్వకంగా కలిశారు. తనకు పదవి రావడానికి సహాయ సహకారాలు అందించిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని శాలువాతో సత్కరించి మిఠాయిలు అందచేసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని పార్టీ కార్యక్రమాల్లో చూరుగ్గా పాల్గొని జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సిఎంను చేసుకోవాలని పెద్దారెడ్డి సూచించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నూర్‌బాష, హాజీవలి, కాశీం, కుమార్‌స్వామి, రాము, వహీద్, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మండల అధికారులు

**కనేకల్, జనవరి 24 ప్రభాతవార్త:**

కనేకల్ మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సంపూర్ణ పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమాలను మండలఅధికారులునిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా కనేకల్ పట్టణంలోని బస్టాండ్ వద్ద ఉన్న చిన్నప్ రెడ్డి సర్కిల్‌లో అధికారులు ప్రజలతో కలిసి పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయరాదని, బహిరంగ మూత్ర, మల విసర్జననుపూర్తిగానిషేధించాలని తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా పబ్లిక్ టాయిలెట్లను వినియోగించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని వివరించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రతి మూడో శనివారం వ్యక్తిగత మరియు సామాజిక పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనేకల్ సర్పంచ్ ఫ్లోరెన్స్ నిర్మల, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో విజయసింహారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి, జి ఎస్ డిప్యూటీ ఎంపీడీవో షేక్షావలి, రీసర్వేడిటీ విజయ్ కుమార్, వీఆర్వో రుద్రప్ప, పంచాయతీ రికార్డు అసిస్టెంట్ మారుతి, బిల్ కలెక్టర్ వరదరాజులు, వెల్ఫేర్ సర్మాస్ వలి, డిజిటల్‌అసిస్టెంట్ నరేష్,సచివాలయాల ఉద్యోగులు, స్థానిక ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ఎన్ఎంయు ధ్యేయం




సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ఎంయు నాయకులు

**కదిరి, జనవరి 24 ప్రభాతవార్త**

ఎపిఎస్ ఆర్టిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమే నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ ధ్యేయమని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్‌వి.రమణ పేర్కొన్నారు. శనివారం స్థానిక డిపోలోని యూనియన్ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎన్‌వి.రమణ అధ్యక్షత వహించా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రనాయకులు చేసిన కృషి ఫలితమే, మెడికల్ అన్‌ఫిట్ ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలు, మహిళల పిల్లలకు వయస్సుతో నిమిత్తం లేకుండా చైల్డ్ కేర్‌సెలవులు తదితర జీవోలు మంజూరు అయ్యాయన్నారు. స్థానిక డిపోలో బస్సుల ఖండిషన్ సరిగా లేదని, హిందూపురం, మదనపల్లి సర్వీసుల సమయం మార్చాలని, హైదరాబాద్ బస్సుల ఖండిషన్ మెరుగు పర్చాలని పలువురు ఉద్యోగులు కోరారు. ఈ సందర్భంగా రీజియన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా రీజియన్ అధ్యక్షులు శ్రీరామ్‌నాయక్, కార్యదర్శి రెడ్డప్పలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాలప్ప, రాజారెడ్డి, జోనల్ నాయకులు సురేంద్ర, రాష్ట్ర అధ్యక్షులు మోకాహరిమోహన్, డిపో నాయకులు బైరిశెట్టి, రామకృష్ణ, లక్ష్మినారాయణ, గంగన్న, జీవ్లానాయక్, ప్రభాకర్‌రెడ్డి, ఆలంఖాన్, అజీజ్, ఆర్టిసి ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం



విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**అమడగూరు, జనవరి 24 ప్రభాతవార్త**

అమడగూరు మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ హైస్కూల్‌లో శనివారం జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈఓ-2 సంపూర్ణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గంగాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సంపూర్ణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గంగాదేవి మాట్లాడుతూ బాలికలు చదువుతోనే కాకుండా అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు ప్రభుత్వం మరియు సమాజం పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. బాలికల విద్య, ఆరోగ్యం, వారి నడవడిక వారి భద్రత పట్ల ముఖ్యంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. బాలికలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే ప్రతి బాలిక సమాజంలో అభివృద్ధి సాధిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్‌వాడి కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అనారోగ్యంతో అంగన్‌వాడి కార్యకర్త మృతి





యశోద (ఫైల్‌ఫోటో).

అంత్యక్రియలకు నగదును అందజేస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రామలక్ష్మమ్మ.

**పామిడి, జనవరి 24 ప్రభాతవార్త**

గత కొంతకాలంగా అనారోగ్యంతో సతమతమవుతున్న పట్టణానికి చెందిన 5వ అంగన్‌వాడి సెంటర్ కార్యకర్త యశోద (55) మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రామలక్ష్మమ్మ పట్టణానికి చెందిన అంగన్‌వాడి కార్యకర్తలతో కలిసి శనివారం యశోద మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రామలక్ష్మమ్మ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అంత్యక్రియలకు రూ.15 వేలను అందజేశారు. అంగన్‌వాడి కార్యకర్తగా గత 32 ఏళ్ళు నుండి విధులను అంకితభావంతో నిర్వర్తిస్తూ అనేక సేవలందించిన యశోద మృతి చెందటం బాధకరం అన్నారు. కాగా మృతురాలుకు భర్త కుమార్తె ఉన్నారు. విధినిర్వాహణలో మృతి చెందిన అంగన్‌వాడి కార్యకర్త యశోద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అలరించిన నృత్యం రూపకం



నృత్యం చేస్తున్న బాల్వికాస్ విద్యార్థులు.

**పుట్టపర్తి రూరల్ జనవరి 24 ప్రభాతవార్త**

ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో బాల వికాస్ అల్యూమిని విద్యార్థులు ప్రదర్శించిన నృత్యం చూపరులను మంత్రముగ్ధులను చేసింది. శనివారం ప్రశాంతి నిలయంలో జరుగుతున్న రెండవ ప్రపంచ వేద సదస్సులో భాగంగా సనాతన ధర్మం, వేదం, ఉపనిషత్తులపై కేరళ రాష్ట్రానికి చెందిన ప్రొఫెసర్ సరిత అయ్యర్, న్యూయార్క్ కు చెందిన ప్రొఫెసర్ వెంకట్ శ్రీ వర్సన్, మహర్షి ఇంటర్నేషనల్ యూనివర్సిటీ కి చెందిన మైఖేల్ సెంటర్ ఫెల్ మొదలగు వక్తలు వేద ఆవిర్భవం, వేద వైభవం గురించి తెలియజేశారు.



వేద పఠనం చేస్తున్న మహిళలు

తిరిగి సాయంత్రం 4:30 నిమిషాలకు వేద పఠ్నంతో కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ముంబై కు చెందిన ఉజ్వల చక్ర దేవ్, ఢిల్లీకి చెందిన సూర్యనారాయణ మూర్తి వేద విద్యపై ప్రసంగం చేశారు. తదుపరి బాలవికాస్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ..శివతాండవం..అను గొప్ప నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన సూపర్లను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వందలాదిమంది దేశ విదేశీ భక్తులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణపై సమావేశం



మాట్లాడుతున్న విద్యాశాఖ అధికారులు

**అనంతపురం న్యూటౌన్, జనవరి 24 ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరము ఒకేషనల్ విద్యార్థులకు పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలు 27-01-2026వ తేదీ నుండి 10-02-2026వ తేదీ వరకు 03 ఎస్పెల్‌లో 15 రోజులు, జనరల్ విద్యార్థులకు 01-02-2026వ తేదీ నుండి 10-02-2026వ తేదీ వరకు 02 స్పెల్‌లో 10 రోజులు జరుపుటకు ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు నిర్ణయించిందని జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి ఇంటర్మీడియట్ విద్య, కన్వీనర్ అనంతపురము వారు పేర్కొన్నారు. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లకు, కెమిస్ట్రీ, జువాలజి అధ్యాపకులకు శనివారం ఉదయం 10 గంటలకు, ఫిజిక్స్, బాటనీ, ఒకేషనల్ అధ్యాపకులకు మధ్యాహ్నం 2 గంటలకు ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాల, అనంతపురములో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ, ఆన్లైన్‌లో మార్కులు నమోదు చేయుట మొదలైన విషయాల గురించి చీఫ్ సూపరింటెండెంట్లకు, అధ్యాపకులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా లోని అన్ని ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా ప్రాక్టికల్ ఎక్సామినర్స్‌గా నియమించబడిన సైన్స్ అధ్యాపకులు హాజరు కావడం జరిగిందని యం.వెంకటరమణ నాయక్, కన్వీనర్, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి, అనంతపురము తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వృత్తి విద్యా శాఖాధికారి యస్.వి.యస్. గురువయ్య చెట్టి, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు, కె. నాగరత్న. యం.కృష్ణమూర్తి, యన్.వెంకటస్వామి, వి.గురుప్రసాద్ పాల్గొన్నారు.

## బాధిత గొర్రెల పెంపక దారుడిని ప్రభుత్వం ఆదుకోవాలి !

- బాధితుడుని పరామర్శించిన బిజెపి నాయకులు !



బాదితులను పరామర్శిస్తున్న దృశ్యం

**రాప్తాడు, జనవరి 24 ప్రభాతవార్త**

రాప్తాడులో రసాయనాలు కలిపిన నీరు తాగి మృతి చెందిన బాధిత గొర్రెల పెంపకందారుడిని ప్రభుత్వం ఆదుకోవాలని కిసాన్ మోక్ష జిల్లా ప్రధాన కార్యదర్శి డిఏ సురేంద్రనాథ్ రెడ్డి,జిల్లా సెక్రెటరీ గొర్ల సుధీర్ రెడ్డి, పండమేటి ఆలయ నెంబర్ మచ్చ ఆదిశేషరెడ్డి, చెన్నకేశవులు కోరారు. బిల్లె గంగాధర్ చెందిన 42 గొర్రెలు మృతి చెందాయి అన్న సమాచారం తెలుసుకున్న బిజెపి నాయకులు బాధిత గొర్రెల పెంపకం దారుడీని పరామర్శించారు. గొర్రెల మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 40 పైగా గొర్రెలు విషయపు నీరు తాగి మరణించడం బాధాకరమన్నారు. మూగజీవాల మృతి వల్ల గొర్రెల పెంపకందారుడికి తీవ్రమైన నష్టం కలిగిందని నష్టపోయిన బాధిత గొర్రెల పెంపకదారుడికి ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

## బెస్ట్ యూనివర్సిటీలో పట్టభద్రులకు డిగ్రీ పట్టాలు

యూనివర్సిటీలో 2వరోజు 3వస్నాతకోత్సవ వేడుకలు

హాజరైన యూనివర్సిటీ చైర్మన్ భరత్ లాల్ మీనా




స్నాత కోస్తాత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం.

**గోరంట్ల జనవరి 24 ప్రభాత వార్త**

గోరంట్ల మండలంలోని కమ్మలవాండ్ల పల్లి గ్రామం వద్దగల బెస్ట్ యూనివర్సిటీలో 3వ స్నాతకోత్సవ వేడుకలో 2వ రోజు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం నిర్వహించిన కార్యక్రమంలో వక్తలు ప్రసంగించారు. ఈ సందర్భంగా పట్టభద్రులు తమ డిగ్రీలను అందుకున్న గౌరవం మరియు ఉద్దేశ్యం యొక్క వాతావరణంలో వేడుక ప్రారంభమైంది, ఇది సంవత్సరాల అంకితభావం మరియు కృషికి ప్రతీక. విద్యా నైపుణ్యం పట్ల విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తూ అత్యుత్తమ విద్యార్థులను బంగారు మరియు వెండి పతకాలతో సత్కరించారు. డాక్టర్ అనిల్ సహస్రబుధే ముఖ్య అతిథులు ప్రసంగించారు. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న వ్యక్తులను రూపొందించడంలో విద్య, నాయకత్వం మరియు జీవితాంతం నేర్చుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. తీనిళిగిఁగే చైర్మన్ శ్రీ భరత్ లాల్ మీనా, విశ్వవిద్యాలయం యొక్క దార్శనికత మరియు ఆవిష్కరణ మరియు విలువలతో నడిచే విద్యను పెంపొందించే దాని లక్ష్యం గురించి అంతర్దృష్టులను పంచుకున్నారు. బెస్ట్ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ రూపా వాసుదేవన్ స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు, గ్రాడ్యుయేట్లు అర్థవంతమైన లక్ష్యాలను సాధించడానికి మరియు భవిష్యత్తు అవకాశాలను విశ్వాసం మరియు బాధ్యతతో స్వీకరించడానికి ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా డాక్టర్ అన్నపూర్ణి సుబ్రమణ్యం, మేజర్ జనరల్ అరుణ్ సాహ్నీ (రిటైర్డ్), శ్రీ ఎన్. శివశైలం, ఐఏఎస్ (రిటైర్డ్), శ్రీమతి తులికా శ్రీమల్, మరియు శ్రీ పంకజ్ శ్రీవాస్తవ్ హాజరయ్యారు, వీరి హాజరు వేడుకకు మరింత ప్రాముఖ్యతను చేకూర్చింది. స్నాతకోత్సవం యొక్క 2వ రోజు కార్యక్రమాలతో ముగించారు.

## బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ



నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న తాసిల్దార్ రవి నాయక్.

**నల్లచెరువు, జనవరి 24 ప్రభాతవార్త**

నల్లచెరువు మండల పరిధిలోని కే పూలకుంట గ్రామంలో ఈనెల 20,వ తారీఖున షేక్ మోలా బి, కాసిం వలి, వీరి బోధ కొట్టం ప్రమాద వశాస్తూ దగ్గం కావడంతో బాధితులు శనివారం నిత్యవసర సరుకులను ఆ కుటుంబానికి తాసిల్దార్ రవి నాయక్ తెలుగుదేశం నాయకులు సమీక్షంలో పంపిణీ చేశారు సివిల్ సప్లై అధికారి గ్రామ వీఆర్వో పాల్గొన్నారు.

